పరస్పరం నవ్వుకునే వారు. జిహాద్ శిక్షణలో ఇలా చేసేవారు. అయితే రాత్రివేళ మాత్రం తమ ప్రభువుకు అధికంగా భయపడేవారు.(షర్'హుస్సున్నహ్)

=====

## ٨ - بَابُ الْأُسَامِي

## 8. నామకరణం

గుర్తు పట్టటానికి, నిర్ధారణకు, పేర్లు పెట్టటం జరుగుతుంది. అయితే పేరుపెట్టటానికి కూడా నియమ నిబంధనలు ఉన్నాయి. మంచి పేర్లు పెట్టాలి. చెడ్డ పేర్లు పెట్టరాదు. అల్లాహ్ ఖుర్ఆన్‌లో కూడా దీన్ని గురించి సూచించారు: "విశ్వసించిన తర్వాత చెడ్డ పేరు చాలా చెడ్డది. అంటే విశ్వ సించిన తర్వాత మంచి పేరే పెట్టాలి. సాధ్యమైనంత వరకు సున్నితత్వం, దీనత్వం ఉట్టిపడే పేర్లు పెట్టాలి. ఇస్లామీయ పరిధిలోని పేర్లే పెట్టాలి. అవిశ్వాసానికి ధిక్కారానికి గురిచేసే పేర్లు పెట్టరాదు. అల్లాహ్ **ఆదేశం:** "ఆయనే, మిమ్మల్ని ఒకేవ్యక్తి నుండి సృష్టించాడు మరియు అతని నుండియే జీవిత సౌఖ్యం పొందటానికి అతనిభార్యను('జౌజను) పుట్టించాడు. అతను ఆమెను కలుసు కున్నపుడు, ఆమె ఒక తేలికైన భారాన్ని ధరించి దానిని మోస్తూ తిరుగుతూ ఉంటుంది. పిదప ఆమె గర్భ భారం అధికమైనప్పుడు, వారు ఉభ యులూ కలిసి వారి ప్రభువైన అల్లాహ్‌ను ఇలా వేడు కుంటారు: "నీవు మాకు మంచి బిడ్డను ప్రసాదిస్తే మేము తప్పక నీకు కృతజ్ఞతలు తెలిపే వార మవు తాము! " **ఆయన** వారికి ఒక మంచి బిడ్డను ప్రసా దించిన పిదప వారు, ఆయన ప్రసాదించిన దాని విష యంలో ఆయనకు సాటి (భాగస్వా ములను) కల్పించ సాగుతారు. కాని వారు కల్పించే భాగస్వాములకంటే అల్లాహ్ మహోన్నతుడు."(అల్ అ'అరాఫ్, **7:189-190**)

అంటే ప్రపంచంలో మానవులు ఆదమ్, 'హవ్వాల ద్వారా వ్యాపించారు. వారిద్దరిలో ప్రేమానురాగాలు జనింప జేశాడు అల్లాహ్. దానివల్ల సంతానం కలుగుతుంది. ఇది అల్లాహ్(త) గొప్ప అనుగ్రహం. అందుకు కృతజ్ఞతలు తెలుపుకోవాలి. కాని కొందరు బిడ్డలు సురక్షితంగా జన్మించినా దైవానికి సాటి కల్పిస్తూ ఉంటారు. అంటే వారికి సరైన, ధర్మసమ్మతమైన పేర్లు పెట్టరు. అందువల్ల ఇస్లామ్ పేర్లు పెట్టటంలో కూడా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది.

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٧٥٠ - [ ١ ] ( متفق عليه ) (١٣٤٤/٣)

عَنْ أنس قَالَ: كَانَ النَّبِيُّ صلى الله عليه وسلم فِي السُّوْقِ فَقَالَ رَجُلٌ: يَا أَبَا الْقَاسِمِ فَالْتَفَتَ إِلَيْهِ النَّبِيُّ صلى الله عليه وسلم فَقَالَ: إِنَّمَا دَعَوْتُ هٰذَا. فَقَالَ النَّبِيُّ صلى الله عليه وسلم: " سَمُّوْا بِاسْمِيْ وَلَا تَكْتَنُوْا بِكُنْيَتِيْ " .

4750. (1) [3/1344-ఏకీభవితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) బజారులో వెళు తున్నారు. ఎవరో, 'అబుల్ ఖాసిమ్' అని పిలిచారు. అప్పుడు ప్రవక్త (స) అతనివైపు చూసారు, దానికి ఆ వ్యక్తి నేను మిమ్మల్ని పిలవ లేదు అని అన్నాడు. అప్పటి నుండి ప్రవక్త (స), 'నా పేరు వంటి పేర్లు మీరు పెట్టుకోవచ్చు. కాని అబుల్ ఖాసిమ్ అని పెట్టు కోకండి,' అని ప్రవచించారు. (బు'ఖారీ, ముస్లిం)

٤٧٥١ - [ ٢ ] ( متفق عليه ) (١٣٤٤/٣)

وَعَنْ جَابِرٍأَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "سَمُّوْا بِاسْمِيْ وَلَا تَكْتَنُوْا بِكُنْيَتِيْ فَإِنِّيْ إِنَّمَا جُعِلْتُ قَاسِمًا أَقْسِمُ بَيْنَكُمْ".

4751. (2) [3/1344-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా పేరువంటి పేరుపెట్టుకోండి. నా కునియత్ వంటి కునియత్ పెట్టుకో కండి. నేను ఖాసిమ్‌గా చేయ బడ్డాను. నేను అల్లాహ్ ఆదేశాలను మీకు పంచుతాను." (బు'ఖారీ, ముస్లిం)

٤٧٥٢ - [ ٣ ] ( صحيح ) (١٣٤٤/٣)

وَعَنِ ابْنِ عُمَرَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ أَحَبَّ أَسْمَائِكُمْ إِلى اللهِ: عَبْدُ اللهِ وَعَبْدُ الرَّحْمٰنِ". رَوَاهُ مُسْلِمٌ.

4752. (3) [3/1344-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్ (త) వద్ద అన్నిటికంటే ఉత్తమ మైన, ప్రియమైన పేర్లు 'అబ్దుల్లాహ్, 'అబ్దుర్రహ్మాన్." (ముస్లిమ్)

٤٧٥٣ - [ ٤ ] ( صحيح ) (١٣٤٤/٣)

وَعَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُسَمِّيَنَّ غُلَامًا يَسَارًا وَلَا رَبَاحًا وَلَانَجِيْحًا وَلَا أَفْلَحَ فَإِنَّكَ تَقُوْلُ: أَثَمَّ هُوَ؟ فَلَا يَكُوْنُ فَيَقُوْلُ لَا". رَوَاهُ مُسْلِمٌ .

وَفِيْ رِوَايَةٍ لَهُ قَالَ: "لَا تُسَمِّ غُلَامًا رَبَاحًا وَلَا يَسَارًا وَلَا أَفْلَحَ وَلَا نَافِعًا".

4753. (4) [3/1344-దృఢం]

సమురహ్‌ బిన్‌ జున్‌దుబ్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు మీ బానిసలకు, యసార్‌, రబా'హ్‌, నజీ'హ్‌, అఫ్‌ల'హ్‌, అనే పేర్లు పెట్టకండి. ఎందుకంటే, మీరు 'యసార్‌ అక్కడ ఉన్నాడా,' అని అంటారు. యసార్‌ అక్కడ లేకపోతే, సమాధానం ఇచ్చేవారు, 'యసార్‌ లేడు' అని అంటారు." (ముస్లిమ్‌)

మరో ఉల్లేఖనంలో "రబాహ్‌, యసార్‌, అఫ్‌లహ్‌, నాఫె'అ" అనే పేర్లు పెట్టకండని ఉంది.

٤٧٥٤ - [ ٥ ] ( صحيح ) (١٣٤٤/٣)

وَعَنْ جَابِرٍ قَالَ أَرَادَ النَّبِيُّ صلى الله عليه وسلم أَنْ يَنْهَى عَنْ أَنْ يُسَمَّى بِيَعْلَى وَبِبَرَكَةَ وَبِأَفْلَحَ وَبِيَسَارٍ وَبِنَافِعٍ وَبِنَحْوِ ذَلِكَ. ثُمَّ سَكَتَ بَعْدُ عَنْهَا ثُمَّ قُبِضَ وَلَمْ يَنْهَ عَنْ ذَلِكَ. رَوَاهُ مُسْلِمٌ.

4754. (5) [3/1344-దృఢం]

జాబిర్‌ (ర) కథనం: ప్రవక్త (స) య'అలా, బరకహ్‌ అఫ్‌ల'హ, యసార్‌, నాఫె'అ మొదలైన పేర్లు పెట్టకూడదని వారిం చాలని అనుకున్నారు. కాని ప్రవక్త (స) మౌనం వహించారు. ఆ తరువాత ప్రవక్త (స) మరణించారు. అంటే ప్రత్యేకంగా నిషేధించలేదు.[17] (ముస్లిమ్‌)

٤٧٥٥ - [ ٦ ] ( صحيح ) (١٣٤٥/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَخْنَى الْأَسْمَاءِ يَوْمَ الْقِيَامَةِ عِنْدَ اللهِ رَجُلٌ يُسَمَّى مَلِكَ الْأَمْلَاكِ". رَوَاهُ الْبُخَارِيُّ.

وَفِيْ رِوَايَةٍ لِمُسْلِمٍ قَالَ: "أَغْيَظُ رَجُلٍ عَلَى اللهِ يَوْمَ الْقِيَامَةِ وَأَخْبَثُهُ رَجُلٌ كَانَ يُسَمَّى مَلِكَ الْأَمْلَاكِ لَا مَلِكَ إِلَّا الله".

4755. (6) [3/1345-దృఢం]

అబూ హురైరహ్‌ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "అల్లాహ్‌ వద్ద అన్నిటికంటే చెడ్డ పేరు, 'చక్రవర్తి' లేదా 'షాహిన్‌ షాహ్‌'. (బు'ఖారీ)

ముస్లిమ్‌ లోని ఉల్లేఖనంలో ప్రవక్త (స) ప్రవచనం, "ప్రపంచంలో షాహీన్‌షాహ్‌ (చక్రవర్తి) అనే పేరు పెట్టుకున్నవాడు తీర్పుదినం నాడు అల్లాహ్‌ (త) వద్ద అన్నిటి కంటే నీచుడు, అందరికంటే అధికంగా దైవాగ్రహానికి గురయ్యే వ్యక్తి. ఎందుకంటే ఉభయ లోకాల్లో అధికారం అల్లాహ్‌(త)దే.

٤٧٥٦ - [ ٧ ] ( صحيح ) (١٣٤٥/٣)

وَعَنْ زَيْنَبَ بِنْتِ أَبِيْ سَلَمَةَ قَالَتْ: سُمِّيتُ بَرَّةَ فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم. "لَا تُزَكُّوْا أَنْفُسَكُمْ اللهُ أَعْلَمُ بِأَهْلِ الْبِرِّ مِنْكُمْ سَمُّوْهَا زَيْنَبَ". رَوَاهُ مُسْلِمٌ.

4756. (7) [3/1345-దృఢం]

'జైనబ్‌ బిన్తె అబీ సలమహ్‌ (ర) కథనం: మొదట నాకు బర్రహ్‌ అనే పేరు పెట్టటం జరిగింది. దాని అర్థం పుణ్యాత్మురాలు. ప్రవక్త (స) 'నిన్ను నువ్వు పొగుడుకోకు. ఎవరు పాపాత్ముమలో, ఎవరు పుణ్యాత్ములో అల్లాహ్‌ (త)కు తెలుసు, ఈమె పేరు 'జైనబ్‌ పెట్టండి,' అని ఆదేశించారు. అప్పటి నుండి నా పేరు 'జైనబ్‌గా చలామణి అవుతోంది. అంటే అవసర మైతే పేరు మార్చుకోవచ్చును.

٤٧٥٧ - [ ٨ ] ( صحيح ) (١٣٤٥/٣)

وَعَنِ ابْنِ عَبَّاسٍ قَالَ: كَانَتْ جُوَيْرِيَةُ اِسْمُهَا بَرَّةُ فَحَوَّلَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم اِسْمَهَا جُوَيْرِيَةَ وَكَانَ يَكْرَهُ أَنْ يُقَالَ: خَرَجَ مِنْ عِنْدَ بَرَّةَ. رَوَاهُ مُسْلِمٌ.

4757. (8) [3/1345-దృఢం]

ఇబ్నె 'అబ్బాస్‌ (ర) కథనం: ప్రవక్త (స) భార్యల్లో ఒకరి పేరు జువైరియహ్‌ ఉండేది. ఆమెకు ముందు 'బర్రహ్‌' అనే పేరు ఉండేది. ప్రవక్త (స) దాన్ని మార్చి జువైరియహ్‌ పెట్టారు. ఎందుకంటే ప్రవక్త (స)కు బర్రహ్‌ - అంటే మేలు పోయింది - అనే పేరు నచ్చలేదు. (ముస్లిమ్‌)

٤٧٥٨ - [ ٩ ] ( صحيح ) (١٣٤٥/٣)

وَعَنِ ابْنِ عُمَرَ أَنَّ بِنْتًا كَانَتْ لِعُمَرَ يُقَالُ لَهَا: عَاصِيَةُ فَسَمَّاهَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم جَمِيْلَةَ. رَوَاهُ مُسْلِمٌ.

4758. (9) [3/1345-దృఢం]

'అబ్దుల్లాహ్‌ బిన్‌ 'ఉమర్‌ (ర) కథనం: 'ఉమర్‌ కూతురి పేరు 'ఆసియహ్‌ ఉండేది. అంటే అవిధేయురాలు. ప్రవక్త (స) ఆమె పేరు మార్చి, జమీలహ్‌ పెట్టారు. (ముస్లిమ్‌)

అరబ్బులు అజ్ఞాన కాలంలో ఇటువంటి పేర్లే పెట్టేవారు. వాటిని వారించడం జరిగింది.

٤٧٥٩ - [ ١٠ ] ( متفق عليه ) (١٣٤٥/٣)

وَعَنْ سَهْلِ بْنِ سَعْدٍ قَالَ: أُتِيَ بِالْمُنْذِرِ بْنِ أَبِيْ أُسَيْدٍ إِلَى النَّبِيِّ صلى الله عليه وسلم حِيْنَ وُلِدَ فَوَضَعَهُ عَلَى فَخِذِهِ فَقَالَ: "وَمَا اسْمُهُ؟" قَالَ: فُلَانٌ: "لَا وَلَكِنْ اِسْمُهُ الْمُنْذِرُ".

---

17) వివరణ-4754: మొదటి 'హదీసు'లో ఇటువంటి పేర్లు పెట్టకూడదని వారించడం జరిగింది. అంటే జాబిర్‌ (ర) మొదటి'హదీసు' విననట్టుంది. అందుకే ఇలా అన్నారు.

4759. (10) [3/1345-ఏకీభవితం]

సహల్ బిన్ స'అద్ కథనం: మున్‌జి'ర్ బిన్ అబీ ఉసైద్ (ర) జన్మించినపుడు అతన్ని ప్రవక్త (స) వద్దకు తీసుకు రావటం జరిగింది. ప్రవక్త (స) అతన్ని తన తొడలపై కూర్చో బెట్టుకున్నారు. ఇంకా, 'ఈ బిడ్డ పేరు ఏమిటి' అని అడిగారు. 'ఫలానా పేరు' అని చెప్పటం జరిగింది. దానికి ప్రవక్త (స) కాదు, 'ఇతని పేరు మున్ జి'ర్' అని అన్నారు. (బు'ఖారీ, ముస్లిం)

٤٧٦٠ - [ ١١ ] ( صحيح ) (١٣٤٥/٣)

عَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَقُوْلَنَّ أَحَدُكُمْ عَبْدِيْ وَأَمَتِيْ كُلُّكُمْ عِبَادُ اللهِ. وَكُلُّ نِسَائِكُمْ إِمَاءُ اللهِ. وَلَكِنَّ لِيَقُلْ: غُلَامِيْ وَجَارِيَتِيْ وَفَتَايَ وَفَتَاتِيْ. وَلَا يَقُلِ الْعَبْدُ: رَبِّيْ وَلَكِنْ لِيَقُلْ: سَيِّدِيْ".

وَفِيْ رِوَايَةٍ: "لِيَقُلْ: سَيِّدِيْ وَمَوْلَايَ".

وَفِيْ رِوَايَةٍ: "لَا يَقُلِ الْعَبْدُ لِسَيِّدِهِ: مَوْلَايَ فَإِنَّ مَوْلَاكُمُ اللهُ". رَوَاهُ مُسْلِمٌ.

4760. (11) [3/1345-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవరూ తన బానిసను, బానిసరాలిని 'నా బానిస, నా బానిసరాలు'అనిపిలవరాదు. మీరందరూ అల్లాహ్ బానిసలు,స్త్రీలు అల్లాహ్ బానిసరాళ్ళు.అయితే 'నాసేవకుడు నాసేవకురాలు' అనిపిలవండి. అదేవిధంగా బాని సలు తమ యజమానులలను 'మా సంరక్షకుడు' అని పిలవ రాదు. అయితే 'మా నాయకుడు' అని పిలవండి.

మరో ఉల్లేఖనంలో బానిసలు తమ యజమానులలను 'మా యజమాని' అని పిలవరాదు. ఎందుకంటే అందరి యజమాని, సంరక్షకుడు అల్లాహ్ ఒక్కడే.' (ముస్లిమ్)

ఇవన్నీ వినయ పూరితమైన పదాలు.

٤٧٦١ - [ ١٢ ] ( صحيح ) (١٣٤٥/٣)

وَعَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا تَقُوْلُوْا: اَلْكَرْمَ فَإِنَّ الْكَرْمَ قَلْبُ الْمُؤْمِنِ". رَوَاهُ مُسْلِمٌ.

4761. (12) [3/1345-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, మీరు ద్రాక్షను 'కర్‌మ' అనకండి. ఎందుకంటే కర్‌మ అంటే విశ్వాసి హృదయం. (ముస్లిమ్)

٤٧٦٢ - [ ١٣ ] ( صحيح ) (١٣٤٦/٣)

وَفِيْ رِوَايَةٍ لَهُ عَنْ وَائِلِ بْنِ حُجْرٍ قَالَ: "لَا تَقُوْلُوْا: اَلْكَرْمُ وَلَكِنْ قُوْلُوْا: اَلْعِنَبُ وَالْحَبَلَةُ "

4762. (13) [3/1346-దృఢం]

వాయి'ల్ బిన్ 'హుజ్ర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం మీరు ద్రాక్షను కర్‌మ అనకండి, 'ఇనబ్, 'హబలహ్ అనండి అని మరో ఉల్లేఖనంలో ఉంది. (ముస్లిమ్)

'ఇనబ్ మరియు 'హబలహ్ అన్నా ద్రాక్ష పళ్లే. అరబ్బులు కర్‌మ అనేవారు. కర్‌మ అంటే గౌరవనీయుడు, మంచి, కారుణ్యం అనే అర్థాలున్నాయి. ఈ పదం ద్రాక్ష పండ్లకు తగదు.

٤٧٦٣ - [ ١٤ ] ( صحيح ) (١٣٤٦/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا تُسَمُّوْا الْعِنَبَ الْكَرْمَ وَلَا تَقُوْلُوْا: يَا خَيْبَةَ الدَّهْرِ فَإِنَّ اللهَ هُوَ الدَّهْرُ". رَوَاهُ الْبُخَارِيُّ.

4763. (14) [3/1346-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు ద్రాక్షకు కర్‌మ అనే పేరు పెట్టకండి. ఇంకా మీరు కాలాన్ని నిరాశకు చెందిన పేర్లు పెట్టకండి. ఎందుకంటే అల్లాహ్‌యే కాలం.[18] (బు'ఖారీ)

అంటే అంతా అల్లాహ్ (త) చేతుల్లోనే ఉంది.

٤٧٦٤ - [ ١٥ ] ( صحيح ) (١٣٤٦/٣)

وَعَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَسُبُّ أَحَدُكُمُ الدَّهْرَ فَإِنَّ اللهَ هُوَ الدَّهْرُ". رَوَاهُ مُسْلِمٌ.

4764. (15) [3/1346-దృఢం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "మీరు కాలాన్ని తిట్టకండి. ఎందుకంటే అల్లాహ్ (త)యే కాలం. అతడే దాన్ని తన ఇష్టం వచ్చినట్టు మలచుతాడు. కాలాన్ని తిట్టటం అల్లాహ్(త)ను తిట్టినట్లే. (ముస్లిమ్)

٤٧٦٥ - [ ١٦ ] ( متفق عليه ) (١٣٤٦/٣)

وَعَنْ عَائِشَةَ قَالَتْ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "لَا يَقُوْلَنَّ أَحَدُكُمْ: خَبُثَتْ نَفْسِيْ وَلَكِنْ لِيَقُلْ:لَقِسَتْ نَفْسِيْ".مُتَّفَقٌ عَلَيْهِ.
وَ ذُكِرَ حَدِيْثُ أَبِيْ هُرَيْرَةَ: "يُؤْذِيْنِيْ ابْنُ آدَمَ"فِيْ"بَابُ الْإِيْمَانِ".

---

18) వివరణ-4763: అజ్ఞాన కాలంలో ప్రజలు కాలాన్ని తిట్టే వారు. ప్రవక్త (స) దీన్ని వారించారు. మంచీ, చెడు రెండూ అల్లాహ్ (త) చేతుల్లోనే ఉన్నాయి. కాలానిది అందులో ఏలాంటి ప్రమేయం లేదు.

4765. (16) [3/1346-ఏకీభవితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "ఎవ్వరూ నా మనస్సు చెడ్డదైపోయింది అని అనకూడదు, నా మనసు భారమైపోయింది" అని అనవచ్చును. (ముత్తఫఖున్ అలైహి)

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٤٧٦٦ - [ ١٧ ] ( إسناده جيد ) (١٣٤٦/٣)

عَنْ شُرَيْحِ بْنِ هَانِئٍ عَنْ أَبِيْهِ أَنَّهُ لَمَّا وَفَدَ إِلى رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم مَعَ قَوْمِهِ سَمِعَهُمْ يُكَنُّونَهُ بِأَبِيْ الْحَكَمِ فَدَعَاهُ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم فَقَالَ: "إِنَّ اللهَ هُوَ الْحَكَمُ فَلَمْ تُكَنّى أَبَا الْحَكَمِ؟" قَالَ:إِنَّ قَوْمِيْ إِذَا اخْتَلَفُوْا فِيْ شَيْءٍ أَتَوْنِيْ فَحَكَمْتُ بَيْنَهُمْ فَرَضِيَ كِلَا الْفَرِيْقَيْنِ بِحُكْمِيْ. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَحْسَنَ هَذَا فَمَا لَكَ مِنَ الْوَلَدِ؟" قَالَ: لِيْ شُرَيْحٌ وَمُسْلِمٌ. وَعَبْدُ اللهِ قَالَ: "فَمَنْ أَكْبَرُهُمْ؟" قَالَ قُلْتُ: شُرَيْحٌ.قَالَ فَأَنْتَ أَبُوْ شُرَيْحٍ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَالنَّسَائِيُّ

4766. (17) [3/1346-ఆధారాలు ఆమోదయోగ్యం]

షురైహ్ బిన్ హానీ తన తండ్రి ద్వారా ఉల్లేఖనం: అతడు తన జాతి వారితో కలసి ప్రవక్త (స) వద్దకు ప్రతినిధిగా వచ్చారు. అతన్ని ప్రజలు అబుల్ 'హకమ్ అని పిలవటం ప్రవక్త (స) విన్నారు. ప్రవక్త (స) అతన్ని పిలిచి, 'అల్లాహ్(త) యే అధికారి, అధికారాలు ఆయన వద్దనుండే వెలువడ తాయి. నువ్వు నీ కునియత్ అబుల్ 'హకమ్ ఎందుకు పెట్టు కున్నావు,' అని అడిగారు. దానికి అతడు, 'నా జాతిలో తగా దాలూ, వివాదాలు తలెత్తితే ప్రజలు నా దగ్గరకే వస్తారు. నేను తీర్పు ఇస్తే ఇరువర్గాలు సంతోషిస్తారు. అందువల్ల నన్ను అబుల్ 'హకమ్ అని పిలుస్తారు,' అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ప్రవక్త (స), 'చాలా మంచిది, నీకు ఎంతమంది పిల్లలు,' అని అడిగారు. దానికి అతడు ముగ్గురు షురైహ్, ముస్లిమ్, 'అబ్దుల్లాహ్ అని అన్నాడు. ప్రవక్త (స), 'పెద్ద వారెవరు,' అని అడిగారు. దానికి అతడు, 'షురై'హ్' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), 'నువ్వు అబూ షురై'హ్,' అని అన్నారు. (అబూ దావూద్, నసాయీ')

٤٧٦٧ - [ ١٨ ] ( ضعيف ) (١٣٤٧/٣)

وَعَنْ مَسْرُوْقٍ قَالَ: لَقِيْتُ عُمَرَ فَقَالَ: مَنْ أَنْتَ؟ قُلْتُ: مَسْرُوْقُ بْنُ الْأَجْدَعِ. قَالَ عُمَرُ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ: "اَلْأَجْدَعُ شَيْطَانٌ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَابْنُ مَاجَهُ.

4767. (18) [3/1347-బలహీనం]

మస్రూఖ్ (ర) కథనం: నేను 'ఉమర్ (ర)ను కలిసాను. అతను, 'నీవెవరవు,' అని అడిగారు. దానికి నేను మస్రూఖ్ బిన్ అజ్‌ద'అ అని అన్నాను. అది విని 'ఉమర్ (ర) 'ప్రవక్త (స) అజ్‌ద'అ షై'తాన్ అని అంటూ ఉండగా నేను విన్నాను,' అని అన్నారు.[19] (అబూ దావూద్, ఇబ్నె మాజహ్)

٤٧٦٨ - [ ١٩ ] ( ضعيف ) (١٣٤٧/٣)

وَعَنْ أَبِيْ الدَّرْدَاءِ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تُدْعَوْنَ يَوْمَ الْقِيَامَةِ بِأَسْمَائِكُمْ وَأَسْمَاءِ آبَائِكُمْ فَأَحْسِنُوْا أَسْمَائَكُمْ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ

4768. (19) [3/1347-బలహీనం]

అబూ దర్‌దా' (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "తీర్పుదినం నాడు మిమ్మల్ని, మీ పేర్లద్వారా, మీ తండ్రుల పేర్ల ద్వారా పిలవటం జరుగుతుంది. అందువల్ల మీరు మంచి పేర్లు పెట్టుకోండి. (అబూ దావూద్, అ'హ్మద్)

٤٧٦٩ - [ ٢٠ ] ( لم تتم دراسته ) (١٣٤٧/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم نَهى أَنْ يَّجْمَعَ أَحَدٌ بَيْنَ اِسْمِهِ وَكُنْيَتِهِ وَيُسَمّى أَبَا الْقَاسِمِ. رَوَاهُ التِّرْمِذِيُّ.

4769. (20) [3/1347-అపరిశోధితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) తన పేరును, తన కునియత్‌ను ఒకచోట చేర్చటాన్ని (అంటే ము'హమ్మద్ అబుల్ ఖాసిమ్ అని అనటాన్ని) వారించారు. (తిర్మిజీ')

ఈ నిషేధం ఆయన జీవితకాలం వరకే.

٤٧٧٠ - [ ٢١ ] ( منكر ) (١٣٤٧/٣)

وَعَنْ جَابِرٍ: أَنَّ النَّبِيَّ صلى الله عليه وسلم قَالَ: "إِذَا سَمَّيْتُمْ بِاِسْمِيْ فَلَا تَكْتَنُوْا بِكُنْيَتِيْ". رَوَاهُ التِّرْمِذِيُّ وَابْنُ مَاجَهُ. وَقَالَ التِّرْمِذِيُّ: هَذَا حَدِيْثٌ غَرِيْبٌ.

وَفِيْ رِوَايَةِ أَبِيْ دَاوُدَ قَالَ: "مَنْ تَسَمّى بِاِسْمِيْ فَلَا يَكْتَنِ بِكُنْيَتِيْ وَمَنْ تَكَنّى بِكُنْيَتِيْ فَلَا يَتَسَمَّ بِاِسْمِيْ".

4770. (21) [3/1347-తిరస్కృతం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నా పేరును మీ పేర్లుగా పెట్టుకోవచ్చు, కాని నా కునియత్

---

19) వివరణ-4767: అజ్‌ద'అ అంటే ముక్కు, చెవి, చేయి, పెదాలు కోయబడి ఉండేవి. షై'తాన్‌ను కూడా అంటారు. ఇది మంచి పేరు కాదు.

وَعَنْ أَنَسٍ قَالَ: كَنَّانِي رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم بِبَقْلَةٍ كُنْتُ أَجْتَنِيْهَا. رَوَاهُ التِّرْمِذِيُّ وَقَالَ: هَذَا حَدِيْثٌ لَا نَعْرِفُهُ إِلَّا مِنْ هَذَا الْوَجْهِ. وَفِيْ "الْمَصَابِيْحِ" صَحَّحَهُ

4773. (24) [3/1348-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: నేను ఒక మొక్కను పీకాను. దాన్ని హమ్'జహ్ అనేవారు. ప్రవక్త (స) నా కునియత్ అబూ హమ్జహ్ పెట్టారు. (తిర్మిజీ'/ ఏకోల్లేఖనం, మసాబీహ్ / దృఢం)

٤٧٧٤ - [ ٢٥ ] ( لم تتم دراسته ) (١٣٤٨/٣)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ: إِنَّ النَّبِيَّ صلى الله عليه وسلم كَانَ يُغَيِّرُ الْاِسْمَ الْقَبِيْحَ. رَوَاهُ التِّرْمِذِيُّ.

4774. (25) [3/1348-అపరిశోధితం]

'ఆయి'షహ్ (ర) కథనం: ప్రవక్త (స) చెడ్డ పేర్లను మార్చి మంచి పేర్లు పెట్టే వారు. (తిర్మిజీ')

٤٧٧٥ - [ ٢٦ ] ( إسناده جيد ) (١٣٤٨/٣)

وَعَنْ بُشَيْرِبْنِ مَيْمُوْنٍ عَنْ أُسَامَةَ بْنِ أَخْدَرِيٍّ أَنَّ رَجُلًا يُقَالُ لَهُ أَصْرَمُ كَانَ فِي النَّفَرِ الَّذِيْنَ أَتَوْا رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا اسْمُكَ؟" قَالَ: "بَلْ أَنْتَ زُرْعَةُ". رَوَاهُ أَبُوْ دَاوُدَ .

4775. (26) [3/1348-ఆధారాలు ఆమోదయోగ్యం]

బషీర్ బిన్ మైమూన్ తన చిన్నాన్న ఉసామా బిన్ అ'ఖ్దరీ ద్వారా ఉల్లేఖనం: ప్రవక్త (స) వద్దకు ఒక బృందం వచ్చింది. వారిలో ఒక వ్యక్తి పేరు అ'స్రమ్ ఉండేది. (దీని అర్థం చెట్టు నరికే వాడు) ప్రవక్త (స) అతన్ని 'నీ పేరేమిటి' అని అడిగారు. ఆ వ్యక్తి 'నా పేరు అ'స్రమ్' అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) కాదు, 'నీ పేరు జుర్'అ ఉండని' అని అన్నారు. (అబూ దావూద్)

٤٧٧٦ - [ ٢٧ ] ( لم تتم دراسته ) (١٣٤٨/٣)

وَقَالَ: وَغَيَّرَ النَّبِيُّ صلى الله عليه وسلم اِسْمَ الْعَاصِ وَعَزِيْزٍ وَعَتَلَةَ وَشَيْطَانٍ وَالْحَكَمِ وَغُرَابٍ وَحُبَابٍ وَشِهَابٍ وَقَالَ: تَرَكْتُ أَسَانِيْدَهَا لِلْاِخْتِصَارِ .

4776. (27) [3/1348-అపరిశోధితం]

ప్రవక్త (స) అనేక చెడ్డపేర్లను మార్చివేసారు. ఉదా: 'ఆ'స్, 'అ'జీ'జ్, 'అత్‌లహ్, షై'తాన్, 'హకమ్, 'గురాబ్, 'హుబ్బాబ్, షిహాబ్ మొదలైన పేర్లను మార్చివేసారు.

ను మీ కునియత్‌గా పెట్టవద్దు. ము'హమ్మద్ అని పేరు పెట్టుకో వచ్చును. కాని అబుల్ ఖాసిమ్ అని కునియత్ పెట్టుకోకూడదు. (తిర్మిజి / ఏకోల్లేఖనం, ఇబ్నె మాజహ్)

మరో ఉల్లేఖనంలో నాపేరు పెట్టుకున్న వారు నా కునియత్ పెట్టకండి. నా కునియత్ పెట్టినవారు నా పేరు పెట్టకండి. (అబూ దావూద్)

٤٧٧١ - [ ٢٢ ] ( ضعيف ) (١٣٤٧/٣)

وَعَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ اِمْرَأَةً قَالَتْ: يَا رَسُوْلَ اللهِ إِنِّيْ وَلَدْتُ غُلَامًا فَسَمَّيْتُهُ مُحَمَّدًا وَكَنَّيْتُهُ أَبَا الْقَاسِمِ فَذُكِرَ لِيْ أَنَّكَ تَكْرَهُ ذَلِكَ. فَقَالَ: "مَا الَّذِيْ أَحَلَّ اِسْمِيْ وَحَرَّمَ كُنْيَتِيْ؟ أَوْ مَاالَّذِيْ حَرَّمَ كُنْيَتِيْ وَأَحَلَّ اِسْمِيْ؟" رَوَاهُ أَبُوْ دَاوُدَ. وَقَالَ مُحْيُي السُّنَّةِ: غَرِيْبٌ.

4771. (22) [3/1347-బలహీనం]

'ఆయి'షహ్ (ర) కథనం: ఒక స్త్రీ వచ్చి ప్రవక్త (స)తో, 'నాకు బిడ్డ జన్మించాడు. నేను ఆ బిడ్డకు ము'హమ్మద్ అనే పేరు అబుల్ ఖాసిమ్ అనే కునియత్ పెట్టాను. అయితే తమకు ఈ విషయం ఇష్టం లేదని నాకు తెలిసింది,' అని విన్నవించుకుంది. అది విని ప్రవక్త (స) 'ఏ విషయం నా పేరును ధర్మసమ్మతం చేసింది. ఎవరు నా కునియత్ నిషిద్ధం చేసింది. అంటే నా పేరును పేరుగా పెట్టవచ్చును. నా కునియత్‌ను కునియత్‌గా పెట్టటం కూడా ధర్మసమ్మతమే. అయితే నా జీవితంలో ఆ రెంటినీ ఒక చోట చేర్చరాదు,' అని అన్నారు.(అబూ దావూద్, ము'హ్యియ్యుస్సున్నహ్ / ఏకోల్లేఖనం)

٤٧٧٢ - [ ٢٣ ] ( لم تتم دراسته ) (١٣٤٨/٣)

وَعَنْ مُحَمَّدِ بْنِ الْحَنَفِيَّةِ عَنْ أَبِيْهِ قَالَ: قُلْتُ: يَا رَسُوْلَ اللهِ أَرَأَيْتَ إِنْ وُلِدَ لِيْ بَعْدَكَ وَلَدٌ أُسَمِّيْهِ بِاسْمِكَ وَأُكَنِّيْهِ بِكُنْيَتِكَ؟ قَالَ: "نَعَمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4772. (23) [3/1348-అపరిశోధితం]

ము'హమ్మద్ బిన్ 'హనఫియ్యహ్, తన తండ్రి ద్వారా కథనం: "ఓ ప్రవక్తా! ఒకవేళ తమరి మరణానంతరం నాకు బిడ్డ జన్మిస్తే, వాడికి ము'హమ్మద్ అనే పేరు, అబుల్ ఖాసిమ్ అనే కునియత్ పెట్టుకోవచ్చా?" అని అడిగాను. దానికి ప్రవక్త (స) "అవును" అన్నారు. (అబూ దావూద్)

٤٧٧٣ - [ ٢٤ ] ( لم تتم دراسته ) (١٣٤٨/٣)

'ఆ'సీ అంటే అవిధేయుడు, 'అ'జీ'జ్ అల్లాహ్ పేరు. కాబట్టి, కేవలం 'అ'జీ'జ్,అని పేరు పెట్టకూడదు. 'అబ్దుల్ 'అ'జీ'జ్, అని పెట్టవచ్చు. 'ఉత్‌లహ్ అంటే కాఠిన్యం, ఇది విశ్వాసికి తగదు. షై'తాన్ అంటే తల బిరుసుగా ప్రవర్తించే వాడు, 'హకమ్ అంటే పాలకుడు, ఇది కూడా దేవుని గుణం, 'గురాబ్ కాకి అని అర్థం, ఇది ఒక పక్షి పేరు, 'హుబ్బాబ్ అంటే పాము ఇంకా షై'తాన్‌ను కూడా అంటారు. షిహాబ్ అంటే అగ్ని అని అర్థం.

٤٧٧٧ - [ ٢٨ ] ( لم تتم دراسته ) (١٣٤٨/٣)

وَعَنْ أَبِيْ مَسْعُوْدٍ الْأَنْصَارِيِّ قَالَ لِأَبِيْ عَبْدِ اللهِ أَوْ قَالَ أَبُوْ عَبْدِاللهِ لِأَبِيْ مَسْعُوْدٍ: مَا سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَقُوْلُ فِيْ (زَعَمُوْا) قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يقول: "بِئْسَ مَطِيَّةُ الرَّجُلِ". رَوَاهُ أَبُوْ دَاوُدَ وَقَالَ: إِنَّ أَبَا عَبْدَ اللهِ حُذَيْفَةُ.

4777. (28) [3/1348-అపరిశోధితం]

అబూ మస్'ఊద్ అ'న్సారీ (ర) అబూ 'అబ్దుల్లాహ్‌తో, "తమరు 'జ'అమూ అనే పదం గురించి ప్రవక్త (స) ద్వారా విన్నారా?" అని అన్నారు. దానికతను "జ'అమూ మనిషికి చాలా చెడ్డ వాహనం," అని ప్రవక్త (స) అంటూ ఉండగా విన్నాను అని అన్నారు.[20] (అబూ దావూద్)

٤٧٧٨ - [ ٢٩ ] ( صحيح ) (١٣٤٩/٣)

وَعَنْ حُذَيْفَةَ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا تَقُوْلُوْا: مَا شَاءَ اللهُ وَشَاءَ فُلَانٌ وَلَكِنْ قُوْلُوْا: مَا شَاءَ اللهُ ثُمَّ شَاءَ فُلَانٌ". رَوَاهُ أَحْمَدُ وَأَبُوْ دَاوُدَ.

4778. (29) [3/1349-దృఢం]

'హుజై'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, మీరు "అల్లాహ్ కోరితే, ఫలానా వ్యక్తి కోరితే" అని అనకండి. కాని 'అల్లాహ్ కోరింది' - ఆ తరువాత - 'ఫలానావ్యక్తి కోరింది.' అని అనండి. (అ'హ్మద్, అబూ దావూద్)

٤٧٧٩ - [ ٣٠ ] ( لم تتم دراسته ) (١٣٤٩/٣)

وَفِيْ رِوَايَةٍ مُنْقَطِعًا قَالَ: "لَا تَقُوْلُوْا: مَا شَاءَ اللهُ وَشَاءَ مُحَمَّدٌ وَقُوْلُوْا مَا شَاءَ اللهُ وَحْدَهُ". رَوَاهُ فِيْ " شَرْحِ السُّنَّةِ".

4779. (30) [[3/1349-అపరిశోధితం]

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: "అల్లాహ్ కోరింది మరియు ము'హమ్మద్ కోరింది అని అనకండి. కాని కేవలం అల్లాహ్ కోరిందే అని అనండి." (షర్ 'హుస్సున్నహ్)

٤٧٨٠ - [ ٣١ ] ( صحيح ) (١٣٤٩/٣)

وَعَنْهُ عَنِ النَّبِيِّ صلى الله عليه وسلم قَالَ: "لَا تَقُوْلُوا لِلْمُنَافِقِ سَيِّدٌ فَإِنَّهُ إِنْ يَكُ سَيِّدًا فَقَدْ أَسْخَطْتُمْ رَبَّكُمْ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4780. (31) [3/1349-దృఢం]

'హుజై'ఫహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, మీరు కపటాచారులను నాయకులుగా పిలవకండి. ఒకవేళ మీరు వారిని అలా పిలిస్తే దైవాన్ని అయిష్టానికి గురిచేసి నట్లే. (అబూ దావూద్)

ఎందుకంటే నాయకుడు గౌరవించబడతాడు. కాని అర్హతలేని వాడిని గౌరవించటం అపరాధం.

## మూడవ విభాగం الْفَصْلُ الثَّالِثُ

٤٧٨١ - [ ٣٢ ] ( صحيح ) (١٣٤٩/٣)

عَنْ عَبْدِ الْحَمِيْدِ بْنِ جُبَيْرِ بْنِ شَيْبَةَ قَالَ: جَلَسْتُ إِلى سَعِيْدِ بْنِ الْمُسَيَّبِ فَحَدَّثَنِيْ أَنَّ جَدَّهُ حَزْنًا قَدِمَ عَلَى النَّبِيِّ صلى الله عليه وسلم فَقَالَ: "مَا اسْمُكَ؟" قَالَ: اِسْمِيْ حَزْنٌ قَالَ: "بَلْ أَنْتَ سَهْلٌ" قَالَ: مَا أَنَا بِمُغَيِّرٍ اِسْمًا سَمَّانِيْهِ أَبِيْ. قَالَ ابْنُ الْمُسَيَّبِ: فَمَا زَالَتْ فِيْنَا الْحُزُوْنَةُ بَعْدُ. رَوَاهُ الْبُخَارِيُّ.

4781. (32) [3/1349-దృఢం]

'అబ్దుల్ 'హమీద్ బిన్ జుబైర్ బిన్ షైబహ్ కథనం: నేను స'యీద్ బిన్ ముసయ్యిబ్ వద్ద కూర్చొని ఉన్నాను. అతను నాకు ఇలా తెలిపారు. అతని తాత గారు 'హ'జ్న్ ప్రవక్త (స) వద్దకు వెళ్ళారు. ప్రవక్త (స) అతన్ని 'నీ పేరేమిటి' అని అడి గారు. దానికి అతడు నా పేరు 'హ'జ్న్ " అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స), "కాదు నువ్వు సహల్‌వి," అని అన్నారు. దానికి అతడు, "మా తండ్రిగారు పెట్టిన పేరును మార్చను," అని అన్నాడు. అప్పటి నుండి మా కుటుంబం లో దుఃఖవిచారాలు చోటుచేసు కున్నాయి.[21]

---

20) వివరణ-4777: 'జ'అమూ అంటే అనుమానం, సంకోచం.

21) వివరణ-4781: 'హ'జ్న్ అంటే బంజరు నేల. సహల్ అంటే సారవంతమైన నేల. ప్రవక్త (స) సహల్ అనే పేరు పెట్టారు. కాని అతను దానికి నిరాకరించారు. పాతపేరే ఉంచు కున్నాడు. వారి కుటుంబం దారిద్ర్య ప్రభావానికి గురయింది. అంటే దీన్నిబట్టి మంచి, చెడ్డ పేర్ల ప్రభావం ఉంటుందని తెలిసింది.

٤٧٨٢ - [ ٣٣ ] ( ضعيف ) (١٣٤٩/٣)

وَعَنْ أَبِي وَهْبِ الْجُشَمِيِّ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "تَسَمَّوْا أَسْمَاءَ الْأَنْبِيَاءِ وَأَحَبُّ الْأَسْمَاءِ إِلى اللهِ عَبْدُ اللهِ وَعَبْدُ الرَّحْمَنِ وَأَصْدَقُهَا حَارِثٌ وَهَمَّامٌ أَقْبَحُهَا حَرْبٌ وَمُرَّةٌ". رَوَاهُ أَبُو دَاوُدَ.

4782. (33) [3/1349-బలహీనం]

అబూ వహబ్ జుషమియ్యి (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ప్రవక్తల పేర్లు పెట్టుకోండి. అల్లాహ్ వద్ద పేర్లన్నిటిలో 'అబ్దుల్లాహ్, 'అబ్దుర్ర'హ్మాన్ ఉత్తమమైనవి. అదే విధంగా అన్నిటికంటే సత్యమైన పేరు 'హారిస్'. దీని అర్థం సంపాదించేవాడు. ఇంకా హమ్మామ్ అంటే నిశ్చయించుకునే వాడు. అదేవిధంగా అన్నిటికంటే చెడ్డపేరు 'హర్బ్ అంటే యుద్ధం, ఇంకా ముర్రహ్ అంటే చేదు, అని అర్థం. (అబూ' దావూద్)

=====

## ٩ - بَابُ الْبَيَانِ وَالشِّعْرِ

## 9. వాక్చాతుర్యం, కవిత్వం

### మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٧٨٣ - [ ١ ] ( صحيح ) (١٣٥٠/٣)

عَنِ ابْنِ عُمَرَ قَالَ: قَدِمَ رَجُلَانِ مِنَ الْمَشْرِقِ فَخَطَبَا فَعَجِبَ النَّاسُ لِبَيَانِهِمَا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنَ الْبَيَانِ لَسِحْرًا". رَوَاهُ الْبُخَارِيُّ.

4783. (1) [3/1350-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ 'ఉమర్ (ర) కథనం: ప్రవక్త (స) వద్దకు తూర్పు నుండి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. తమ మాటల ద్వారా ప్రభావితం చేసారు. ప్రజలందరూ వారి మాటలు విని ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అప్పుడు ప్రవక్త (స) 'కొందరి ప్రసంగాలు, మాటలు చేతబడిలా ప్రభావ పూరితంగా ఉంటాయి' అని ప్రవచించారు.[22] (బు'ఖారీ)

٤٧٨٤ - [ ٢ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنْ أُبَيِّ بْنِ كَعْبٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنَ الشِّعْرِ حِكْمَةً". رَوَاهُ الْبُخَارِيُّ.

4784. (2) [3/1350-దృఢం]

ఉబయ్ బిన్ క'అబ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం: ''కొన్ని కవిత్వాలు వివేకపూరితంగా ఉంటాయి.''[23] (బు'ఖారీ)

٤٧٨٥ - [ ٣ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنِ ابْنِ مَسْعُوْدٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "هَلَكَ الْمُتَنَطِّعُوْنَ". قَالَهَا ثَلَاثًا. رَوَاهُ مُسْلِمٌ.

4785. (3) [3/1350-దృఢం]

'అబ్దుల్లాహ్ బిన్ మస్'ఊద్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''మాటల ద్వారా, పదాల ద్వారా ప్రభావానికి గురి చేసేవారు నాశనం అయ్యారు.'' ఇలా మూడుసార్లు పలికారు. (ముస్లిమ్)

٤٧٨٦ - [ ٤ ] ( متفق عليه ) (١٣٥٠/٣)

وَعَنْ أَبِيْ هُرَيْرَةَ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَصْدَقُ كَلِمَةٍ قَالَهَا الشَّاعِرُ كَلِمَةُ لَبِيْدٍ: أَلَا كُلُّ شَيْءٍ مَا خَلَا اللهَ بَاطِلُ".

4786. (4) [3/1350-ఏకీభవితం]

అబూ హురైరహ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''కవుల్లో ఎవరైనా మంచిమాట అని ఉంటే అది లబీద్ చెప్పిన మాటే అన్నికంటే సత్యమైనదని చెప్ప వచ్చును. అంటే అల్లాహ్ (త) తప్ప ఇతరులందరూ నాశం అయ్యేవారే.''[24] (బు'ఖారీ, ముస్లిమ్)

٤٧٨٧ - [ ٥ ] ( صحيح ) (١٣٥٠/٣)

وَعَنْ عَمْرِوبْنِ الشَّرِيْدِ عَنْ أَبِيْهِ قَالَ: رَدِفْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم يَوْمًا فَقَالَ: "هَلْ مَعَكَ مِنْ شِعْرِ أُمَيَّةَ بْنِ أَبِي الصَّلْتِ شَيْءٌ؟ "قُلْتُ: نَعَمْ. قَالَ:"هِيْهِ "فَأَنْشَدْتُهُ بَيْتًا. فَقَالَ: "هِيْهِ" ثُمَّ أَنْشَدْتُهُ بَيْتًا فَقَالَ: "هِيْهِ" ثُمَّ أَنْشَدْتُهُ مِائَةَ بَيْتٍ. رَوَاهُ مُسْلِمٌ.

4787. (5) [3/1350-దృఢం]

'అమ్ర్ బిన్ షురైద్ తన తండ్రి ద్వారా కథనం: ఒక రోజు నేను వాహనంపై ప్రవక్త (స) వెనుక

---

22) వివరణ-4783: అంటే ప్రభావపూరితమయిన మాటలు. అదేవిధంగా కొందరి ప్రసంగాలు కూడా అవి న్యాయాన్ని- అన్యాయంగా, సత్యాన్ని- అసత్యంగా నిరూపిస్తాయి. అంటే కొంతమంది మాటలు, ప్రసంగాలు చాలా ప్రభావపూరితంగా ఉంటాయి.

23) వివరణ-4784: కొన్ని కవిత్వాల్లో ఎంతో వివేకపూరితమైన విషయాలు ఉంటాయి. దానివల్ల ప్రజలకు లాభం కలుగు తుంది. కొన్ని కవిత్వాలు వృథాగా ఉంటాయి.

24) వివరణ-4786: ఇతడు ప్రఖ్యాత కవుల్లో ఒకడు. ఇతడు అజ్ఞాన కాలం, ఇస్లామ్ రెంటినీ పొందాడు. ఇతడు 157 సంవత్సరాలు జీవించాడు. ఇతని ఒక కవిత్వాల సంపుటం ఉండేవి, దాన్ని ''సబ్'అహ్ ము'అల్లఖహ్'' అంటారు.